# నవభూమి

## తెలంగాణ అనుబంధం

19 అక్టోబర్,2024 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in






## బల్దియా కమిషనర్‌గా ఇలంబర్తి బాధ్యతలు

**హైదరాబాద్-నవభూమి:** జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, అడిషనల్ కమిషనర్లు నళినీ పద్మావతి, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, సీసీపీ శ్రీనివాస్, సీపీఆర్వో మహమ్మద్ ముర్తుజా అలీ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, రవికిరణ్, వెంకన్న, ఓఎస్డీ వేణుగోపాల్, ఆయా విభాగాల సీనియర్ అధికారులు కమిషనర్ ఇలంబర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

### టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ పరీక్షలకు కేంద్రాలను సిద్ధంచేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

గ్రూప్ పరీక్షలను టీజీపీఎస్సీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లను సిద్ధం చేసి రూట్ మ్యాప్‌ల ప్రకారం సిబ్బందిని నియమించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ, జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 6,216 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గంగాధర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావు, పరీక్షల సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్య

**ఉప్పల్-నవభూమి ప్రతినిధి:** ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతానికి చెందిన వెంకట్రామయ్య (39) రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌లో ఉంటున్నాడు. పంజాగుట్ట ఏసీపీ కార్యాలయం లో రెండేండ్లుగా హోంగార్డుగా పనిచేస్తున్నాడు. తన నివాసంలో గురువారం సాయంత్రం చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

**వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యే.!**

గత సంవత్సరం సెప్టెంబర్‌లో రవీందర్ అనే హోంగార్డు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు యత్నించి.. ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవీందర్ చికిత్స పొందుతున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దవాఖానకు వెళ్లి హోంగార్డును పరామర్శించడమే కాకుండా.. తాము అధికారంలోకి వచ్చిన 100



రోజుల్లోనే హోంగార్డుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరం కావస్తున్నా తమ సమస్యలను సర్కార్ పట్టించుకున్న పాపాన పోలేదని హోంగార్డులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం హోమ్‌గార్డుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొని విఫలమైనదని, వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యేనని హోంగార్డులు ఆరోపించారు.

## మియాపూర్‌లో చిరుత కలకలం

- మెట్రో డిపో సమీపంలోని నరేన్ గార్డెన్ వద్ద సంచారం
- భయాందోళనకు గురైన స్థానికులు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి అక్టోబర్ 18:** మియాపూర్ ప్రాంతంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. కాంక్రీట్ జంగిల్ లాంటి ప్రాంతంలో చిరుత కనిపించడం అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు.

స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన మియాపూర్ పోలీసులు చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మియాపూర్ మెట్రో డిపో వెనుక భాగంలో నరేన్ గార్డెన్స్ సమీపంలో చిరుత పులి కనిపించిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.



శుక్రవారం సాయంత్రం ఆరున్నర నుండి ఏడు గంటల మధ్యలో చిరుత పులి నడుచుకుంటూ వెళ్లిందని ఒడిశాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు చెప్పాడు. నరేన్ గార్డెన్స్ ఫంక్షన్ హాళ్లను అనుకుని ఉన్న స్థలంలో ప్రైమార్క్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టింది. కాగా సెల్లార్ కోసం తవ్వి పోసిన మట్టిపై నడుచుకుంటూ వెళ్లడం చూశామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ సర్వేనెంబర్ 28లోని ప్రభుత్వ భూమిలో గల నడిగడ్డ తాండ వైపు చిరుత పులి వెళ్లిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఇక్కడికి చేరుకుని చిరుత కోసం గాలిస్తున్నారు.


2

వ్యవసాయం చేసేటోళ్లు తగ్గుతున్నారు..

## యోగ శిక్షణా తరగతులు



**హైదరాబాదు** సంపూర్ణ ఆరోగ్యానికి మన భారతీయ ఋషులు అందించిన టువంటి 10 రోజుల యోగ శిక్షణ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ హుడా కాంప్లెక్స్ సరూర్ నగర్ లో శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణా తరగతులు 20వ తారీకు నుండి ప్రారంభమవుతున్నాయని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ యోగ గురువు శ్రీ ఇస్మాయిల్ గురూజీ తెలియజేశారు ప్రతిరోజు ఉదయం 5 గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరుగుతున్నది. రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మానవాళికి యోగా ఒక గొప్ప వరం, కరోనా వచ్చిన తర్వాత అందరి శరీరాలు శారీరకంగా బలహీనమైపోయాయి దేనితో రకరకాల జబ్బులు వెంటాడుతున్నాయి ఎన్ని రకాల వైద్య విధానాలు ఉపయోగించిన కష్టంగానే మారింది ఆరోగ్యం అందుకని యోగ సాధన తో మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవచ్చు శ్రీ గురు నిలయం ఆధ్వర్యంలో ఈ యోగశిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నది.మీ యోగ శిక్షణలో వ్యాయామాలు ప్రాణాయామాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం నేర్పించబడును, సంపూర్ణ ఆరోగ్యానికి 15 రకాల పచ్చ కూరగాయలతో అమృతహారం అందిస్తూ నేచర్ క్యూర్ విధానంలో యోగవిద్య నేర్పించడం జరుగుతున్నది. ఆశ్రమాలలో యోగ విద్యను నేర్చుకొని గత 20 సంవత్సరాలుగా కొన్ని వేల మందికి విద్యను బోధిస్తున్న స్వధర్మయోగి, యోగ రత్న, యోగ సేవ రత్న, అవార్డు గ్రహీత శ్రీ యోగేశ్వర్ చే శిక్షణ అందించబడును. మరిన్ని వివరాల కోసం 9603256572 ద్వారా నమోదు చేసుకోగలరు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**చొప్పదండిా అక్టోబర్ 18 (నవభూమి):** చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రంలో " శుక్రవారం సభ"నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి వివరించారు. మహిళలకు 59 రకాల ఆరోగ్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు ఏఎన్ఎం అరుణ అంగన్వాడి టీచర్ కడారి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

**చొప్పదండిా ,అక్టోబర్ 18 ( నవభూమి):** విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలని చొప్పదండి పట్టణ బిజెపి కార్యదర్శి భీమనాతిని వరుణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫీజులు చెల్లించని కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని అన్నారు. ఫీజుల బకాయిలు విడుదల చేయకుంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఏబీవిపి పట్టణ ఎస్ ఎఫ్ డి ఇంచార్జ్ మునిగంటి వెంకటేష్ టౌన్ హాస్టల్ ఇన్చార్జ్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.




### వ్యవసాయం చేసేటోళ్లు తగ్గుతున్నరు ..

# నాబార్డు 2021-22 రిపోర్టు

- పల్లెల్లో వ్యవసాయంపై ఆధారపడ్డ కుటుంబాలు 55 శాతమే
- మిగిలిన 45 శాతం ఫ్యామిలీలు ఇతర పనుల్లో..!
- పెరిగిన లాగోడి ఖర్చులు.. మిగులుబాటు నామ్కే వాస్తే
- వ్యవసాయ కుటుంబాల నెలవారీ సగటు
- ఆదాయం రూ.13,874.. ఖర్చు 13,093
- ప్రతి నెలా మిగులుతున్నది రూ.781 మాత్రమే
- గత్యంతరం లేక పొట్టకూటి కోసం ఇతర పనులకు



**కల్వకుర్తి,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):**–ఒకప్పుడు పల్లె అంటే ఎవుసం. గ్రామీణ ప్రాంతాల్లోని జనం మొత్తం వ్యవసాయం,దాని అనుబంధ వృత్తులపై ఆధారపడి జీవించేవాళ్లు.కానీ కాలక్రమేణా పల్లెల్లో వ్యవసాయంపై ఆధారపడేవాళ్ల సంఖ్య తగ్గిపోతున్నది. తాజాగా నాబార్డ్ రిలీజ్ చేసిన 'సెకండ్ ఆలిండియా రూరల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే 2021–%–%22'లో ఇదే తేలింది. తెలంగాణ పల్లెల్లో 55% మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడి బతుకుతుండగా..మిగిలిన 45% కుటుంబాలు వ్యవసాయేతర పనులు చేస్తున్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో రైతు కుటుంబాలకు సగటున కేవలం 2 ఎకరాల భూమి ఉందని, ఈ తరహా చిన్నకమతాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాక చాలా మంది ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు వెతుక్కున్నట్లు సర్వే తేల్చింది.భూమి కౌలుకు ఇచ్చి వేరే పనులకు..రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2,330 కుటుంబాలను నాబార్డ్? సర్వే చేసింది.దీని ప్రకారం.. వ్యవసాయ ఆదాయం తగ్గిపోవడంతో గ్రామీణులు ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మళ్లుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతు కుటుంబాలు, అందుబాటులో ఉన్న భూమిని పరిగణనలోకి తీసుకుంటే సగటున ఒక్కో కుటుంబానికి 2 ఎకరాల భూమి మాత్రమే ఉంది. చిన్నకమతాల వల్ల రైతుకుటుంబాలకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవసాయ కుటుంబ నెలవారీ సగటు ఆదాయం రూ. 13,874 కాగా.. నెలవారీ ఖర్చు 13,093గా ఉంది. అంటే ప్రతి నెలా రూ. 781 మాత్రమే మిగులుతున్నది.గతంలో ఇది రూ. 998గా ఉండేది. వ్యవసాయ కుటుంబ ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణది 8వ స్థానం. అత్యధికంగా పంజాబ్‌లో ఒక్కో రైతు కుటుంబానికి రూ. 31,433 ఆదాయం వస్తుండగా..అక్కడ నెలకు రూ. 5,683 మిగులుతున్నట్లు నాబార్డు సర్వేలో వెల్లడైంది. గతంలో రైతుకుటుంబాలు తమకున్న భూమిలో పండే పంటలపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తే..వడ్రంగి, కమ్మరి, కుమ్మరి లాంటి కులవృత్తులవాళ్లు పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించేవాళ్లు. యాంత్రికీకరణ కారణంగా కులవృత్తులు దెబ్బతినడంతో వాళ్లంతా ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకుంటున్నారు. వ్యవసాయ కూలీలది కూడా ఇదే పరిస్థితి.ఈ క్రమంలో కొత్తతరంలో చాలా మంది వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. కొందరు ఆయా గ్రామాల్లో,ఇంకొందరు సమీప పట్టణాల్లో చిన్నచిన్న ఉద్యోగాలు చూసుకుంటున్నారు.స్వయం ఉపాధితో పాటు సర్వీస్?రంగంలోనూ ఎక్కువ మంది కొలువులు వెతుక్కుంటున్నారు. ఇక చిత్రమైన పరిస్థితి ఏమిటంటే వ్యవసాయంలో తగినంత ఆదాయం లేక తమ భూములను ఇతరులకు కౌలుకు ఇచ్చి,కుటుంబపోషణ కోసం రైతు కుటుంబాలు ఉద్యోగాలు చేసుకుంటున్నాయని నాబార్డు రిపోర్ట్? స్పష్టం చేసింది.సగటు అప్పుల్లోనూ మనమే టాప్ దేశంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ. 90,372 అప్పు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం రూ. 1,29,599 అప్పు ఉంది. ఇందులో



వ్యవసాయ కుటుంబాలే అధికంగా ఉన్నాయని నాబార్డ్? తన రిపోర్ట్?లో పేర్కొంది. 2016లో రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య 79% ఉంటే.. 2021%–%22 నాటికి అది 92%కి పెరిగింది. ఇది రాష్ట్రంలోని భూముల హోల్డింగ్?పై ప్రభావం చూపుతున్నది. ఈ సర్వే ప్రకారం రాష్ట్రంలో భూముల హోల్డింగ్ ?క్రమంగా తగ్గుతున్నది.గతంలో వ్యవసాయ కుటుంబాలకు ఇంటి జాగాతో పాటు సగటున రెండున్నర ఎకరాల భూమి ఉంటే అది రెండు ఎకరాలకు తగ్గింది. అదే దేశవ్యాప్తంగా సగటు భూమి హోల్డింగ్ 2016%–%–17లో 1.08 హెక్టార్ల నుంచి 2021%–%–22లో 0.74 హెక్టార్లకు తగ్గింది.ఆదాయంతో పాటే పెరిగిన ఖర్చులు కొన్నేండ్లుగా పంటల మద్దతు ధరలు పెరుగుతు న్నందున రైతుల ఆదాయం పెరుగుతున్నదని, కానీ, ఖర్చులు కూడా అదే స్థాయిలో పెరుగుతు న్నాయని నాబార్డు తన రిపోర్ట్‌లో విశ్లేషించింది. వ్యవసాయంలో పెరిగిన పెట్టుబడులు, పెట్టుబడు ల కోసం చేస్తున్న అప్పులు, వాటి వడ్డీలతో రైతుల పై భారం పడుతున్నది. అదీగాక ఒకప్పుడు రైతు లు తమకు కావాల్సిన అన్నిరకాల కూరగాయలు,పండ్లు, పప్పులు, నూనెగింజలు తమ పొలంలో పండించుకునేవాళ్లు. అయితే.. ప్రస్తుతం అవన్నీ బయట నుంచి ఎక్కువ రేట్లకు కొనుగోలు చేయా ల్సిన పరిస్థితి ఏర్పడింది.దీనికితోడు పెరిగిన విని యోగ సంస్కృతి పల్లెను తాకింది. ఖర్చులు విపరీ తంగా పెరిగిపోయాయి.మారిన వాతావరణ పరిస్థి తులు,పెరిగిన గాలి కాలుష్యం,నీటి కాలుష్యం,ఆహారపు అలవాట్లలో మార్పు వెరసి రోగాలు, వైద్య ఖర్చులు రెట్టింపయ్యాయి.ఫలితంగా ఆదాయం పెరిగినా ఖర్చులు తీసేస్తే మిగులు అంతంత మాత్రమేనని నాబార్డు తేల్చింది.రాష్ట్రంలో ఒక రైతు కుటుంబానికి సగటున రూ. 781 మాత్రమే మిగు లుతున్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# చొప్పదండి కళాకారులకు సన్మానం

**చొప్పదండిా అక్టోబర్ 18 ( నవభూమి):** చొప్పదండికి చెందిన డోలక్ కళాకారుడు రాజును గాయకుడు చీకట్ల లక్ష్మయ్య ను ఇల్లంతకుంటలో ఘనంగా సన్మానించారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ శాఖ, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం ఇల్లంతకుంట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప పడిపూజలలో కళాకారుడు రాజును, తన భక్తి పాటలతో పరవశింపజేస్తున్న గాయకుడు లచ్చయ్యను అభినందించారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు రాజు దేశ్ పాండే, గురు స్వామి రాజు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి :-18-10-2024** నేడు రాయపర్తి మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎదునూరి బన్ని, మరియు ఎర్ర చింట్టు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఈ రోజు వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమండ్ల యశశ్విని ఝాన్సీ రేడ్డి గారు బిఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు

## చేతి పంపుల మరమ్మతుల నిర్వహణ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు



**పాలకుర్తి 18-10-2024** రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మిషిన్ భగీరథ శాఖ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు చేతి పంపుల మరమ్మతుల మరియు నిర్వహణ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు..ఈ కార్యక్రమంలో %=బొ% డిఇ, %ూజు%, ఎమ్మార్వో, ఎంపిడిఓ, సంబందిత అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## ల్యాండ్ రెగ్యులేషన్ సర్వేను పరిశీలించిన అధికారులు

**కాటారం,అక్టోబర్ 18 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల సర్వే కాటారం మండలంలో శరవేగంగా కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో శుక్రవారం రోజున సర్వే బృందం నిర్వహిస్తున్న పనులను డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య పరిశీలించి పలు సూచనలు, సలహాలు జారీ చేశాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఇరిగేషన్ ఏఈ రాజేశం,రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్సులు షఖీర్ ఖాన్,నవ్య శ్రీ, నాగరాజు,రాజశేఖర్,గంగాధర్,జోస్న, లక్ష్మీ,సురేష్,కుమారస్వామి,ప్రవీణ్, రెవిన్యూ,ఇరిగేషన్, పంచాయతీ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



### నేర ప్రవృత్తి గలవారి జీవన విధానంలో,

# ప్రవర్తనలో మార్పు రావాలి

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- రాత్రివేళల్లో మునిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రూపేష్







**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** మునిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ రౌడీలు, కేడిలు , సస్పెక్ట్ లను తనిఖీ చేశారు. విలేజ్ విజిటింగ్స్ చేస్తూ, వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం రాత్రి , సంగారెడ్డి జిల్లా, మునిపల్లి పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రూపేష్ అనంతరం రాత్రి 10 గంటలకు మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీలు, కేడిలు మరియు సస్పెక్ట్ ల ఇండ్ల వద్దకు ఎస్పీ నేరుగా వెళ్ళి తనిఖీ చేశారు. వారితో మాట్లాడుతూ.. ప్రస్తుతం వారి జీవన విధానం, వారు చేస్తున్న పని/ఉద్యోగం గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో చేసిన తప్పులను తిరిగి పునరావృతం చేయకుండా సత్:ప్రవర్తన కలిగి సాధారణ జీవన విధానాన్ని కలిగి ఉండాలని సూచించారు. సత్:ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే హిస్టరీ షీట్లను తీసివేయడం జరుగుతుందన్నారు. అనంతరం మునిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ యువతతో మాట్లాడారు. యువత చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దని, విధ్యావంతులు ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. చదువు పూర్తయిన అనంతరం జాబ్ ట్రయల్స్ చేస్తూ, కలిసి చదువుకొని, ఉద్యోగం సాధించి ఆదర్శంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో గ్రంధాలయాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు సహకరించాలని సూచించారు. గంజాయి, నిషేదిత ఇతర మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, గ్రామ రక్షణ, దొంగతనాల నివారణకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ విలేజ్ విజిటింగ్ లో జిల్లా ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్స్ చంద్రయ్య మరియు మునిపల్లి ఎస్ఐ లు ఉన్నారు..

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- వీడియోకాన్ఫరెన్స్ సందర్భంగా కలెక్టర్ వెల్లడి

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ద్వారా నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.నవంబర్ 17, 18 తేదీలలో జరిగే గ్రూప్-3 పరీక్షలు, డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2, గ్రూప్-3 రాత పరీక్షలను పురస్కరించుకుని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లు, ప్రాంతీయ సమన్వయకర్తలతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.50 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్న దృష్ట్యా ఇప్పటినుండే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా లో గ్రూప్ -3 పరీక్షలకు 17వేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని , అభ్యర్థులకు మొత్తం 49 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే అధికారులు ఈ కేంద్రాలను సందర్శించి వసతి సదుపాయాలను పరిశీలించారని అన్నారు. గ్రూప్-3 పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఇతర మెటీరియల్ ను కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య భద్రపరిచేందుకు రెండు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. త్వరగా స్ట్రాంగ్ రూమ్ లకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పిస్తామని, పరీక్షా కేంద్రాల వివరాలను కూడా ఆన్లైన్ ద్వారా పంపిస్తామని అన్నారు. ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమిస్తామని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు తావులేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అర్హత గల ప్రతీ ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనాలి

### తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి



**కాటారం,అక్టోబర్ 18 నవభూమి ప్రతినిధి:** కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటర్ గా నమోదు చేసుకోవాలని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి కోరారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామని,ఓటర్ నమోదు పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామని తెలిపారు.2018 నుండి 2024 వరకు ఆరు సంవత్సరాల కాలంలో కనీసం మూడు సంవత్స రాలైనా ఉన్నత పాఠశాలలో సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులు అని,ఓటర్ నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగ్నైజెడ్ టీచర్ల యూనియన్ కాటారం మండల ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి,కార్యదర్శి జి.గీత,రమేష్, కాటారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.ఉమాదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి రూ.25 కోట్ల నిధుల మంజూరు



**కాటారం,అక్టోబర్ 18 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గంలో రహదారుల నిర్మాణాల కొరకు గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం కింద 25 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేసారు.కాటారం - భూడిదపల్లి, గుండ్రాత్ పల్లి - ఉట్లపల్లి,ఓడిపిలవంచ - గూడూర్, ధామెరకుంట - ఆరేంద,ఖానాపూర్ - ఎల్ మడుగు మధ్యలో ఉన్న రహదారులకు మహర్దశ రానున్నట్లు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేశాడు.

# శరన్నవరాత్రుల్లో విశేష పూజలు

### మణిహారం దక్కించుకున్న మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజినీ )

**నర్సాపూర్ నవభూమి:** మండల కేంద్రం కొల్చారం లోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న మణిహారాన్ని గురువారం రాత్రి జరిగిన వేలంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని 10008/- రూపాయలకు దక్కించుకున్నారు. కాగా శుక్రవారం ఉదయం శివాలయంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్ గౌడ్ ( గజినీ ) కీ అందజేశారు. ఆలయ పూజారి మురలీధర్ పంతులు మంత్రోత్సహరణల మధ్య పూజలు చేసి అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ దిన దినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజిరెడ్డి, చెన్నయ్య, పెద్దాపురం అశోక్,చౌరిగారి సంతోష్, అంజయ్య, సిద్దిరాములు తదితరులు ఉన్నారు.



### ఉద్యోగ భద్రత కల్పించి గెస్టు లెక్చరర్స్‌కు

# న్యాయం చేయాలి

- హైకోర్టు ఉత్తర్వుల మేరకు 1654 మంది
- 5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి
- గెస్ట్‌లెక్చరర్స్ రాష్ట్ర నేతఅయిల సదానందం గౌడు

**కల్వకుర్తి,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):**-తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "త్రిమెన్ కమిటీ" ద్వారా శాస్త్రీయబద్దంగా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131 /2023 ఉత్తర్వుల ప్రకారం ఎం టి ఎస్(మినిమమ్ టైం స్కేల్ ) ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.హైకోర్టుఆర్డర్ కాపీలనుసియం రేవంత్ రెడ్డి ఆఫీసులో,తెలంగాణ ఉద్యమ రథసారథి ఎం.ఎల్.సి కోదండరాంకు, మంత్రులు శ్రీధర్ బాబు,సీతక,శ్రీనివాసరెడ్డి,ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి హైకోర్టు ఆర్డర్ కాపినిఅందజేశాము.మీ సమస్య న్యాయ బద్దమైంది మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోనినాగర్ కర్నూల్ జిల్లాలో 15 కాలేజీల్లో 73 మంది,పాలమూరు జిల్లాలో13 కాలేజీల్లో 63 మంది,వనపర్తి జిల్లాలో12 కాలేజీలో 47మంది,గద్వాల జిల్లాలో8 కాలేజీలో 35 మంది,నారాయణ పేట జిల్లాలో8 కాలేజీలో 32 మంది,ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మొత్తం 56 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 242 మంది గెస్ట్ లెక్చరర్స్ విధులు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో405ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1654 మంది కలరు.కార్పొరేట్ కాలేజీలు దాటికి కుదేలైపోతున్న ప్రభుత్వ ఇంటర్ విద్యాసంస్థల్ని బలోపేతం చేయడానికి ఇంటర్ విద్యార్థి కార్ల సూచనలతో గత 10 సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో అంకితభావంతో సమర్థవంతంగా పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచుతు,రికార్డ్ స్థాయిలో ఇంటర్ రిజల్ట్స్ తెప్పించడములో గెస్టు లెక్చరర్స్ కృషి బలమైంది.గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్ పై వివక్ష పూరితంగా వ్యవహారించింది.చాలిచాలీచాలని జీతంతో సంవత్సరంలో 7,8 నెలలు మాత్రమే జీతం ఇస్తు అనేక ఇబ్బందులకు గురిచేసింది . జీతాలు లేక





జీవితాలు ముదుకు సాగక కుటుంబ భారంతో కొట్టుమిట్టాడుతు అభద్రతా భావానికి గురై వనపర్తి,వెల్దండ,మెదక్, కొల్లాపూర్ లో 5 మంది గెస్ట్ లెక్చరర్స్ మరణించడానికి కారణమైనది.

ప్రస్తుత నేటి ప్రజా ప్రభుత్వము సియంరేవంత్ రెడ్డిఆధ్వర్యంలో చక్కగా పాలిస్తు ప్రజలకిచ్చిన హామీలను నెరవేస్తుంది.ఎలక్షన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారము అతిథి ఆధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తరం ప్రకారం ఎం టి ఎస్ గా మార్చాలని మేధావులు,విద్యావేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తాం

- తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అభివృద్ధికి కృషి చేస్తా.. అధైర్య పడొద్దు: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మర్పల్లి :నవభూమి :** తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల పై రుణాలు ఉన్న ప్రతి రైతుకు వచ్చే డిసెంబర్ 9వ తారీకు లోపు రుణమాఫీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు శు క్రవారం మర్పల్లి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ ప్రమాణస్వీకారానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఇందులో భాగంగా మర్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వర్ మాట్లాడుతూ మర్పల్లిలో రోడ్ల అభివృద్ధి మరియు మార్కెట్ స్థలాలను కోసం వారికి విన్నపించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మరి కూలీలు పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైనంతవరకు రైతులు ఆయిల్ ఫామ్ సంబంధించిన పంటలు వేసుకుంటే రైతులకు ఎంతో లాభదాయకమని గుర్తు చేశారు అంతకుముందు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచింది గాని నాలుగు నెలల అభివృద్ధి మాత్రమే ప్రజలు చూశారు కానీ మిగతా రోజుల్లో ఊహించని రీతిలో నియోజకవర్గం మెరుగైన అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి వైస్ చైర్మన్ గూడెం మల్లేష్ యాదవ్ తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు యాదవ్ జిల్లా సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి గూడెం నరసింహులు మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ డైరెక్టర్ సుగ్రీవులు





బంటారం మోమిన్ పెట్ మండల పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై గుంతలను త్వరితగతిన పూడ్చివేయాలి

### ప్రజావాణిలో రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించిన కాటారం వాసి రామిల్ల రాజబాపు




**కాటారం,అక్టోబర్ 18 నవభూమి ప్రతినిధి:**జాతీయ రహదారి 353 పై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి మహాదేవపూర్ మండల కేంద్రం వరకు 353 జాతీయ రహదారి పై గుంతలు ఏర్పడి,చాల వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని శుక్రవారం రోజున హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిభ పులే భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో కాటారం గ్రామ వాసి రామిల్ల రాజబాపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అంద జేశాడు.ఇసుక లారీల అధిక లోడ్లతో జాతీయ రహదారి టైర్ల గాడాలు పడి గుంతలు గుంతలుగా ఏర్పడిందని,ఎంతోమంది వాహనదారులు ప్రమాదాలు జరిగి ఆస్పత్రి పాలయ్యారని, ఎన్ని సార్లు అధికార్లకు విన్నవించినా ఉపయోగం లేకుండా పోయిందని పిర్యాదు చేసినట్లు తెలియ జేశాడు.ఈ ప్రాంత గ్రామాల ప్రజలు అటో లల్లో, ద్విచక్ర వాహనాల పైన ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మధ్యనే ఈ జాతీయ రహదారి పై టోల్గేట్ ఏర్పాటుచేశారని, రహదారుల పనులు పూర్తి అయ్యేంతవరకు టోల్ గేట్ కు అనుమతులు ఇవ్వద్దని,నేషనల్ హైవే సేఫ్టీ అధారిటీ వారికి 353 జాతీయ రహదారి పై ఉన్న గుంతలు పూడ్చేసే విధంగా,ఈ ప్రాంత ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా చూడాలని,ప్రయాణికుల కు అనుగుణంగా ఈ రహదారి తీర్చి దిద్దాలని ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం సమర్పించాడు.

## నవోదయలో పరిమిత ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**చొప్పదండి, అక్టోబర్ 18(నవభూమి)** : చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల్లో పరిమిత ఖాళీలకు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ మంగ తయారు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు 2025- 2026 విద్య సంవత్సరానికి గాను వెబ్సైట్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8 ,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**కల్వకుర్తి,ఊరుకొండ,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):-** ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన కంతం చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనరోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయంమృతి చెందారు.బిజెపి ఊర్కొండ మండల యువకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడు కంతం చంద్రయ్య ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలియజేసి,తక్షణ ఆర్థిక సహాయం 5000/- రూపాయలు మండల బిజెపి నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి,సందీప్ కుమార్,లక్ష్మణ్ కుమార్ గౌడ్,కొమ్ము శ్రీను,బండి మల్లేష్,రాచకొండ గోపి,ఆంజనేయులు,కిట్టు మరియుమృతుడికుటుంబసభ్యులుపాల్గొన్నారు.



# 12 దాటిన పత్తా లేని వ్యవసాయ శాఖ అధికారులు

- ◆ అన్నదాతలకు అండగా నిలవాల్సిన అధికారులు ఎక్కడ?
- ◆ అయోమయంలో అన్నదాతలు..అందుబాటులో లేని అధికారులు
- ◆ నకిలీ విత్తనాలపై సమగ్రమైన చర్యలు తీసుకోవాలి
- ◆ రైతులకు అందుబాటులో ఉండాలని నిరసన కార్యక్రమం








**బయ్యారం అక్టోబర్ 18 నవభూమి** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు,పంటలన్నీ ఆగమాగం అయి రైతులకు తీవ్ర నష్టాలు సంభవించాయి.అలాంటి ఈ సమయంలో అన్నదాత ఆరుగాలం కష్టం చేసి పండించే పంటలకు నకిలీ పురుగుమందు నకిలీ విత్తనాలు ఇచ్చి దళారులు దండిగా దోచుకుంటున్నారని సమాచారం ఇవ్వడానికి ఇక్కడికి వచ్చిన రైతులకు వ్యవసాయ అధికారి కార్యాలయానికి తాళం వేసి ఉండడం అలాగే సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయి తమ గోడుని ఎవరికి వెళ్లబుచ్చుకోవాలో అర్థం కాక గంటల సమయం వ్యవసాయ కార్యాలయంలో వేచి ఉన్న అధికారులు ఎవరూ రాకపోవడంతో రైతులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారని వారున్నారు. ఈరోజు సెలవు దినం కూడా కాదని,అయినా అధికారులు ఎందుకు కార్యాలయానికి రాలేదో అర్థం కావట్లేదు అని ఇలా అధికారులు తమ విధులను డుమ్మా కొట్టడంపై స్థానిక రైతులు తీవ్రంగా మండిపడ్డారు. కొందరు రైతులు పంట నష్ట పరిహారం కోసం వస్తే మరి కొందరు రైతులు,రుణమాఫీ విషయంలో కార్యాలయాలకు తరచూ వస్తూ వెళ్తుంటారని ఈ క్రమంలో అధికారులు అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉండాలి తప్ప ఇలా కార్యాలయానికి తాళాలు వేసి ఉండడం ఏంటని పలువురు రైతులు కోపోద్రికులయ్యారు. ఇదిలా ఉంటే కొంతమంది మధ్య దళారులు రబి పంట కోసం ఈ విత్తనాలు బాగుంటాయి ఆ విత్తనాలు బాగుంటాయని నమ్మబలికి అధిక రేట్లకు నఖిలి విత్తనాలను విక్రయిస్తు రైతులను అప్పుల కోరల్లో నెడుతున్నారు, కాబట్టి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని అన్నదాతకు అండగా,నిలిచి నకిలీ విత్తనాలను పురుగుమందులు అమ్మే వారిపై ఉప్పు పాదం మోపాలని రైతులు డిమాండ్ చేశారు.నకిలీ విత్తనాల వల్ల సగం కంకి సగం కర్రే మిగిలింది ఐకేఎంఎస్.ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద వ్యవసాయం అంటే మొదటిగా గుర్తు వచ్చేది మొక్కజొన్న వ్యవసాయమే,అలాంటి మొక్కజొన్న నకిలీ విత్తనాల వలన తీవ్ర నష్టాలకు గుర్రై చేనులో సగం పంటకంకులైతే సగం ఉత్త చొప్ప బెండ్లుగా పెరుగుతున్నాయి, ఇలా పెరగడం వల్ల రైతు పెట్టుబడి మొత్తం నీరుగారి పోయి చేసిన అప్పు తీర్చలేక వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మన దేశం వ్యవసాయక దేశం అని ఎంతో గొప్పగా చెప్పుకునే మనం దేశంలో రైతులకు మాత్రం సరైన గౌరవం దక్కడంలేదు ఎక్కడ చూసినా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు పెట్రేగిపోతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ నకిలీ విత్తనాల పై కట్టిన ఆంక్షలు పెట్టి సరైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం పేర్కొన్నారు..

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

- ◆ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం భూమి పూజ
- ◆ పూర్వ విద్యార్థులు, ప్రజల పారిశ్రామిక వేత్తల విరాళాలు
- ◆ ఉత్సాహంగా ముందుకు వస్తున్న పూర్వ విద్యార్థులు
- ◆ విద్యార్థుల కల సాకారం చేస్తా : వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఆయన ఆ కళాశాలకు పూర్వ విద్యార్థులు.. ఉత్తమ విద్యార్థిగా మన్ననలు అందుకోవడంతో అక్కడి నుంచే మొదలైంది ఆయన ఘన కీర్తి.. ప్రస్తుతం ఆ కళాశాల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి.. ఇది పూర్తయితే ఆయన రాజకీయ ప్రస్థానంలో ఇది ఒక చెక్కుచెదరని దీప్తి.. ప్రస్తుతం అటువైపే అడుగులు వేస్తున్న ఆయనే మన షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్". ప్రస్తుతం పూర్వ విద్యార్థుల సహకారంతో, పారిశ్రామికవేత్తలు స్వచ్ఛంద విరాళాలతో పాటు తన సొంత ఖర్చుతో సోమవారం ఉదయం 9:30 గంటలకు షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నారు. దీనికి నేతలే కాకుండా, పూర్వ విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిస్తున్నారు. ఒక్కసారి ఈ కళాశాల పూర్వాపరాల్లోకి వెళితే..నిన్నటి నీడలు..షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 70వ దశకంలో ప్రారంభమైంది. అప్పటినుంచి ఎంతోమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారు. వారిలో వీర్లపల్లి శంకర్ కూడా ఒకరు. 1986- 88 మధ్యన ఆయన ఇదే కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. అయితే కాలక్రమేణా ఈ కళాశాల సదుపాయాలు కోల్పోయి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పాఠశాల పెచ్చులు ఊడిపోవడం, కిటికీలు తలుపులు లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్లు వంటివి లేకపోవడం, విద్యార్థులకు చదువులకు అవసరమైన పరికరాలు లేకపోవడం, ప్రస్తుతం ఉన్న గదులు సరిపోకపోవడం వంటి అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్న, దీనిని గత పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కరువైంది. దీనితో ఈ కళాశాలను నమ్ముకున్న గ్రామీణ నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ వస్తున్నారు. ఇక వర్తమానం లోకి వస్తే..కొత్త ఎమ్మెల్యే.. కొత్త వెలుగు..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారంలోకి రాగానే ఈ కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రభుత్వ నిధులతో కాకుండా పూర్వ విద్యార్థులు అందరిని ఒక వేదికపైకి తెచ్చి, తాను సైతం ఆర్థిక సహకారం అందించి ఈ కళాశాలను ఐదు కోట్ల వ్యయంతో అత్యాధినికంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందులో భాగంగా గత ఆగస్టు 15వ తేదీన కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. దీనితో చాలామంది పూర్వ విద్యార్థులు ఈ కళాశాల నిర్మాణానికి ముందుకు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఇబ్రహీం లాంటి వాళ్లు లక్షల రూపాయల్లో చందాలు ఇవ్వడానికి ముందుకు రావడం విశేషం. ఇక పూర్వ విద్యార్థులు తమ తమ స్థాయిని పట్టి వేలల్లో, వందల్లో కూడా సాయం అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం వసూలైన స్వచ్ఛంద విరాళాలు, అగ్ర నేతల హామీలతో కళాశాల నిర్మించవచ్చున్న ధైర్యం రావడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి భూమి పూజకు పూనుకున్నారు. ఎల్లుండి సోమవారం నాయకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత కళాశాల విద్యార్థులు, అభిమానులు కళాశాల సిబ్బంది, ప్రజా సంఘాల సమక్షంలో కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేయనిన్నట్లు ప్రకటించారు. దీని ద్వారా ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న తన కల సాకారం కావడమే కాకుండా, విద్యార్థుల కల కూడా సాకారం అవుతుందని ఆయన చెప్తున్నారు. మొత్తానికి ధైర్యంగా ముందడుగు వేసి అనుకున్నది సాధించిన ఎమ్మెల్యే అందరి అభిమానాన్ని , అభినందనలను అందుకుంటుండడం విశేషం.

# స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం

### స్వామివివేకానంద సేవా బృందం ఆధ్యక్షుడు శివ కుమార్

### విద్యార్థులకు స్వచ్ఛభారత్ కిట్స్ పంపిణీ










**కల్వకుర్తి,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):**–కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్ ) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశుమందిర్ లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యి మాట్లాడారు.ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలని,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ్ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అని తెలిపారు.సేవ బృందం ఆధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలి అని కోరారు.అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్(డైరీ,టోపీలు,పెన్నుల) పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు,పాఠశాల ప్రధానాచార్యులు రాజు,సేవా బృందం సభ్యులు హర్షిత్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

**పాపన్నపేట:అక్టోబర్18:నవభూమి:** మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం కంటి వైద్య నిపుణులు రమేష్ సుమారు 120 మంది విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం కలిగిన 8 మంది విద్యార్థులను గుర్తించారు. వీరికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్, ఉపాధ్యాయులు నజీరొద్దీన్, అశోక్ కుమార్, నర్సింలు, సిద్దేశ్వర్, రేఖ లు పాల్గొన్నారు.



### వాగు మధ్యలో విద్యుత్ స్తంభాల వ్యవహారంపై

# చర్యలు తీసుకోండి

- ◆ విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- ◆ రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు చర్యలు తతీసుకోవాలి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రకృతి సహజ సిద్ధమైన వాగులను ధ్వంసం చేస్తూన్న వారిపై ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. బొబ్బిలిచెరువు ప్రధాన ఆధారితమైన మహమ్మద్ అలీగుడ వాగు మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం పట్ల షాద్నగర్ మాజీ ఎ. ఎమ్మెల్యే ఒక్కని నర్సింహులు విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈ శ్యాం సుందర్ రెడ్డి, షాద్ నగర్ ఏడీ సత్యానారాయణతో కలిసి వాగు వ్యవహారంపై మాట్లాడారు. ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలోని బొబ్బిలి చెరువుకు సంబంధించిన నీటి ఆధారిత పనరులైన మహ్మద్ గూడ వాగు మధ్యలో విజయానంద్ పేపర్ మిల్లుకు సంబంధించి విద్యుత్ స్తంభాలు 33/11 కేవీ లైన్ సంభాలను ఏర్పాటు చేయడం సబబు కాదని మాజీ ఎమ్మెల్యే డీఈ శ్యాంసుందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇటీవలే ఈ అంశాన్ని 'వార్త' దినపత్రిక ద్వారా ఈ సమస్యను తెలుసుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అధికారికి తెలిపారు. అక్కడ వాగు మధ్యలో 33/11 కేవీ విద్యుత్ స్తంభాలు సిమెంటు దిమ్మెలు వేసి కట్టారని, పక్కనే ఉన్న "సమన్వయ వెంచర్" నిర్వాహకులు సహజసిద్ధ వాగును కుదించి సిమెంట్ బ్రెయిన్ నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి వెంచర్ నిర్వాహకులతో పాటు విజయానంద్ పేపర్ మిల్లుకు సం బంధించి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఒక్కని నర్సింహులు కోరారు. ఈ సందర్భంగా డీఈ శ్యాంసుందర్ రెడ్డి స్పందించి స్థానిక ఏడి సత్యనారాయణ, ఏఈ వినోదో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చూడాలని వాగు మధ్యలో కాకుండా పక్కన రోడ్డు ఉన్నా, లేదా ఇతర స్థలాలు. ఉన్నా వాటిలో



నుండి సరఫరా అయ్యే విధంగా స్తంభాలు ఉండాలని, వారుకు అంతరాయం కలగవద్దని అధికారులకు సూచించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకో వాల్సిందిగా కిందిస్థాయి అధికారులకు డీఈ శ్యాంసుందర్ రెడ్డి సూచించారు. ఇదిలా ఉండగా గతంలో ఇక్కడే సేవలు అందించిన డీఈ శ్యాంసుందర్ రెడ్డి పదోన్నతి పొంది ఇక్కడికి రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సంతోషం వ్యక్తంచేశారు. అప్పట్లో ఏడీగా సేవలు అందించిన శ్యాంసుందర్ రెడ్డి ఈ ప్రాంతానికి మళ్లీ రావడంతో బక్కని నర్సింహులు అప్యాయంగా పలకరించారు.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

# త్వరితగతిన పరిష్కరించాలి

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** పట్టణ స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలని, చేపట్టిన లేక్ ఫెన్సింగ్ పనులను వేగంగా పూర్తిచేయాలి , ప్రభుత్వ భూములను కాపాడాలని ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు . శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, డీఈలు, ఏఈఈలు నీటిపారుదల శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు తో ప్రధాన ఎజెండా అంశాల పై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ ప్రధానంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) యొక్క పురోగతిని పరిశీలించడం జరిగింది. ఎల్ 1, ఎల్ 2, మరియు ఎల్ 3 లాగిన్ స్థాయిలలో ఉన్న దరఖాస్తుల పురోగతి గురించి సంబంధిత అధికారులను సమీక్షించారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఈ అంశంలో ఆధికారులకు వేగంగా పనులను పూర్తి చేయాలని సూచించారు, అలాగే పెండింగ్ పనులను త్వరగా ముగించాలని ఆదేశించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ( ఎచ్ ఎం డి ఏ) పరిధిలో ఉన్న సరస్సులకు ఫెన్సింగ్ వేయడం, అలాగే



**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



డ్రెయిన్ డైవర్షన్ పనులను పర్యవేక్షించడం ,సరస్సుల పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలని, సరైన ఫెన్సింగ్ పనులను చేపట్టి చెరువులను కాపాడాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి మున్సిపల్ కమిషనర్ రోజువారీ తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శుభ్రతపై ఎలాంటి రాజీ పడకూడదని, పట్టణం పరిశు భ్రంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ఎటువంటి అలసత్వం నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి పి ఓ సాయిబాబా ,ఎడి సెర్వే ల్యాండ్ అధికారి ఇగ్నేష్ , ఆర్ డి ఓ రాజు ,ఇరిగేషన్ అధికారులు , తహసీల్దార్లు , మునిసిపల్ కమిషనర్లు , టి పీ ఎస్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సీఈఓ సాయి రెడ్డి



**నర్సాపూర్ నవభూమి:** రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని కొంగోడు , నాయిని జాలల్పూర్ గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ల సమక్షంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ సాయి రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికీ రైతులందరూ నాణ్యమైన ధాన్యాన్ని తరలించి సహకరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవంలో వైస్ చైర్మన్, గంప లక్ష్మయ్య నాయిని శేషగిరి,గొల్ల పందరి, అంబరేష్, లక్ష్మీ నరసమ్మ, గోపాల్, మానయ్య దుర్గా గౌడ్, దుర్గేష్, నాయకులు వెంకట్ నర్సింలు, విట్టల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన యువకుడు ఎరుకలి బాలచందర్





**వీపనగండ్ల అక్టోబర్ 19 నవభూమి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఎరుకలి బాలపీరు లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. మృతుడు బాలచందర్ కు ఒక అక్క ఒక చెల్లెలు ఉన్నది. మృతుడు బాలచందర్ వయస్సు 20 సంవత్సరాల. తండ్రి చనిపోవడంతో చదువు మధ్యలోనే ఆపేసి కులవృత్తిని నమ్ముకొని పందుల మేపుకుంటూ, చిన్న పని, పెద్ద పని చేసుకుంటూ తల్లికి అక్క చెల్లెళ్లకు కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబాన్ని పోషణ చుసుకుంటూ జీవనోపాధి కొనసాగించేవాడు. రెండు రోజుల నుంచి అమ్మాయి పల్లి గ్రామంలో మృతుడు ఎరుకలి బాలచందర్ కనిపించకపోవడంతో తల్లి అక్క చెల్లెలు సమీప బంధువులను, మరియు వివిధ గ్రామాలను తెలిసిన వారిని అడగడం మరియు వెతకడం ప్రారంభించారు. కానీ ఎలాంటి ఫలితం కనబడలేదు ఫోను స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. అమ్మాయి పల్లి నుండి వీపనగండ్లకు వెళ్లే రహదారి వెంబడి ఉన్న చెట్ల పోదల దగ్గర బైకు వీపనగండ్లకు వెళ్లే వారికి కనిపించడంతో దగ్గరకు వెళ్లి చూడగా దుర్వాసనతో ఒక వ్యక్తి మోదుగ చెట్టుకు తాడుతో ఉరికీ వేలాడుతూ కనిపించడం జరిగింది, ఇటుగా వెళ్లేవారు అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లి చూస్తే మృతుడు ఎరుకలి బాలసుందర్ గా గుర్తించారు. వీపనగండ్ల పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగానే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది అని వీపనగండ్ల పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష,500 జరిమానాలి



**కల్వకుర్తి,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):**–నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కల్వకుర్తి న్యాయస్థానం ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది.వివరాల్లోకి వెళితే కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ అష్రఫ్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. కల్వకుర్తి పోలీసులు అతన్ని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి అశ్రపు కు రెండు రోజుల జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే,వాహన తనిఖీలో పట్టుబడినట్లైతే చట్టపరంగా కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

### అంతర్రాష్ట్ర గొలుసు దొంగను పట్టుకున్న

# మహబూబాబాద్ టౌన్ పోలీసులు

- విక్రమ్‌పై సస్పెక్ట్ షీట్, పీడీ యాక్ట్ కేసు పెట్టి నిఘా పెంచడం జరుగుతుంది
- గుర్తుతెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగితే సమాచారం ఇవ్వండి
- ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్




**మహబూబాబాద్ా నవభూమి జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణంలో గత కొంత కాలంగా వరుస చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నందున ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు చెన్నయ్య అడిషనల్ ఎస్పీ క్రైమ్ పర్యవేక్షణలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు ఆధ్వర్యంలో టౌన్ మరియు %జజూ% పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి ఈ రోజు తేదీ ఉదయం 6 గం,లకు వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ – ఇల్లందు ప్రధాన రహదారిలో ఆర్తి గార్డెన్ సమీపంలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం నుండి మహబూబాబాద్ వైపు కు హీరో స్పెండర్ బైకు పై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్పీ కార్యాలయంలో విలేకర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులతో కలిసి 2013 వరకు ఖమ్మంలో ఉండేవాడని, ఆ తర్వాత విక్రం తల్లి దండ్రులు గార్ల బయ్యారం కు షిఫ్ట్ కావడంతో విక్రం అక్కడే కిరాయి ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్ ఫోన్ లో ఆన్ లైన్ బెట్టింగ్ ఆడటం అలవాటు అయి డబ్బులు పోగొట్టుకొని అప్పులైనాడు, తిరిగి డబ్బులు ఎలా సంపాదించాలని సెల్ ఫోన్ ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సిన్లు చాలాసార్లు చూసి, తను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లు చేసి డబ్బులు సంపాదించి, అప్పులు తీర్చి తిరిగి ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆడుతూ జల్సాలు చేస్తూ బ్రతుకుదాం అని ప్లాన్ చేసుకొని గత సంవత్సరం నుండి తన తండ్రి యొక్క హీరో స్పెండర్ ప్లస్ బైక్ పై ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాల ఏరియాలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలు చేశాడని, గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు ఎవరు గుర్తుపట్టకుండా తమ బైక్ యొక్క నెంబర్ ప్లేట్ ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్ స్నాచింగ్ లు చేసేవాడని, ఇప్పటివరకు మహబూబాబాద్ పట్టణంలో కృష్ణ కాలనీ లో ఒకటి, బ్యాంకు కలోనీలో రెండు, కంకర బోడు ఏరియా లో ఒకటి చొప్పున మొత్తం 4, ఖమ్మం టౌన్ ఏరియాలో 7 గొలుసు దొంగతనాలు చేశాడని, తాను దొంగిలించిన బంగారు వస్తువులను ఎవరికైనా అమ్ముకునేందుకు తమ స్పెండర్ బైక్ పై ఈరోజు మహబూబాబాద్ కు వస్తుండగా ఆర్తి గార్డెన్స్ వద్ద పోలీసు వారు పట్టుకోని అతని దగ్గర ఉన్న 22.4 తులాల బంగారు, స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం, %ాజూజూశీ% స్మార్ట్ ఫోన్ –1, మొత్తం 16 లక్షల 94 వేల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై సస్పెక్ట్ షీట్ మరియు పీడీ యాక్ట్ కూడా పెట్టి నిఘా పెంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్ 100 కి కాల్ చేయాలనీ కోరారు. ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు విజయ్ కుమార్, నరేష్, బాలు, మధుసూధన్ రెడ్డి లను ఎస్పీ అభినందించినారు.

# రెండు మాసాల్లో దర్గాకు ఘాట్ రోడ్డు



**నల్లగొండ నవభూమి** జిల్లా కేంద్రం క్లాక్ టవర్ సెంటర్‌లోని హజ్రత్ సయ్యద్ లతీఫుల్లా షాఖాద్రి దర్గాను భక్తులు దర్శించుకునేందుకు రెండు నెలల్లో ఘాట్ రోడ్డును నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మదీనా మసీద్‌లో సంప్రదాయ పద్ధతిలో ప్రార్ధన అనంతరం గంధం ఊరేగింపును కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దర్గా వద్దకు వెళ్లేందుకు గట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.30కోట్లతో చేపట్టనున్నట్లు తెలిపారు. వృద్ధులు, మహిళలు సైతం దర్గాను దర్శించుకునేందుకు వీలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తన హాయంలోనే దర్గా అభివృద్ధి చెందిందని, గత 10 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హిందువులు, ముస్లింలు ఐక్యమత్యంతో జరుపుకునే ఉత్సవం ఉర్సు లని, ఈ సంప్రదాయాన్ని భవిష్యత్‌లో కూడా కొనసాగించాలన్నారు. దక్షిణ భారతదేశంలో గుట్టపై ఉన్న ఏకైక దర్గాగా లతీఫుల్లా ఖాద్రీ దర్గా ప్రసిద్ధి చెందిందన్నారు. అనంతరం గంధాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించగా, గుట్టమెట్ల దగ్గరికి చేరుకోగానే జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు స్వాగతం పలికి దర్గాపైకి తీసుకెళ్లారు. ముతవల్లులు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. గంధం ఊరేగింపులో మార్ఫా వాయిద్య కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లోని ఫంకాలను కూడా ఊరేగింపుగా తీసుకొచ్చారు. పోలీస్ హెడ్‌క్వార్టర్ నుంచి కూడా పోలీస్ గంధాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చారు. దర్గా ప్రాంతమంతా భక్తులతో సందడిగా మారింది. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతోపాటు మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేషగౌడ్, ముతవళు లు సమీల్లాఖాద్రీ, హవేజ్, ఉబేద్, తదితరులు పాల్గొన్నారు.ఎక్కడా లేని విధంగా బొట్టుగూడ పాఠశాల నిర్మాణం రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.3కోట్లతో జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో ఉన్నత పాఠశాలను నిర్మిస్తున్నట్టు మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ పాఠాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని గదుల్లో ఏసీతో పాటు విద్యార్థులకు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని, పార్కిం గ్, అధునాతన టైల్స్, ఫ్లోరింగ్, ఎలక్ట్రిల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లోపించకుండా చేపట్టాలని ఆదేశించారు.క్రీడలకు అధిక ప్రాధాన్యం రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం కప్– 2024 టార్చ్ ర్యాలీ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌కు చేరింది. క్రీడా జ్యోతిని అందుకున్న మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో క్రీడలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో సీఎం టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అంతకుముందు క్రీడా జ్యోతిని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రారంభించారు. హైదరాబా ద్ రోడ్ నుంచి ఈ ర్యాలీ క్లాక్ టవర్ వర కు సాగింది. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రె స్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, డీవైఎసవో సిహెచ్.విష్ణుమూర్తిగౌడ్, హఫీజ్‌ఖాన్, శంభులింగం, కిరణ్‌కుమార్, నజీర్, పీఈటీలు పుల్లయ్య, ప్రవీణ్‌కుమార్, గిరిబాబు, కరీం, దాసు పాల్గొన్నారు.

నవభూమి



## క్యాన్సర్ వ్యాధుల పట్ల ప్రజల ప్రభుత్వం ఉండాలి : డాక్టర్ డిఎం హెచ్ఓ చంద్రమోహన్





**వీపనగండ్ల, అక్టోబర్ 19 నవభూమి** వీపనగండ్ల సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో అమ్మాయి పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్ర శిబిరాన్ని డి.ఎం.హెచ్.ఓ చంద్రమోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,,, దీర్ఘకాలిక వ్యాధులు, బి.పి, డయాబెటిక్, క్యాన్సర్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సకాలంలో నివారణ మందులు వాడాలని సలహా ఇచ్చారు. అదేవిధంగా జీవితంలో ఆరోగ్యంగా ఉండడానికి యోగ, వ్యాయామాలు, నడక లాంటి క్రియలను దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పోషక విలువల కూరగాయలు , వేడి పదార్థాలను ఆహారంలో తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో రమణారావు, డి.ఎల్.పి. ఓ రఘునాథ్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ కరుణ శ్రీ, హెచ్. ఏ, జహంగీర్, సుజాత, రామేశ్వరి ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోండి: పర్షపాకుల శేఖర్,ఎం సైదులు యాదవ్

**కల్వకుర్తి,అక్టోబర్ 18,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలో కల్వకుర్తి కుర్మిద్ద రోడ్డు సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల సర్వేనెంబర్ 746 ఈ /1 సర్వే నెంబర్లు అక్రమ వెంచర్ చేసిన టిఆర్ఎస్ నాయకుడు, అధికారుల అండదండలతో వెంచర్ చేసిన నాయకుడు పలుమార్లు కల్వకుర్తి మున్సిపాలిటీ పాత కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. 746 ఈ /1 సర్వే నెంబర్లు రాళ్లు తీసేస్తున్నారు.మళ్లీ అధికారుల కనుసైగలతో రాళ్లు పాతుతున్నారు.ఇందులో అక్రమ వెంచర్ పై అధికార పార్టీ కనుసైకుల్లో నడుస్తుంది.ఇట్టి విషయంపై కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం ఫిర్యాదు తీసుకోవడం జరిగింది. అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వ్యవరిస్తున్నారు.ప్లాట్లు ఉన్న పేద ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరదాకు సైదులు యాదవ్. పరుష పాకుల శేఖర్.సుభాన్ ఖాదర్,జగన్, తదితరులు పాల్గొన్నారు.



### మర్పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు

# పూర్తి సహకారం అందిస్తాం

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్









**మర్పల్లి వికారాబాద్ా అక్టోబర్ 18 నవభూమి జిల్లా ప్రతినిధి** మార్కెట్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారుశుక్రవారం వికారాబాద్ జిల్లా మార్పల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసన మండలి చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గార్ల తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రైతు రుణ మాఫీ, ఆరు గ్యారంటీ ల స్కీం లను ప్రతి ఒక్కరికి అందించడం ప్రభుత్వ లక్ష్య మన్నారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేయగలుగుతున్నమ్మన్నారు. మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి, మార్కెట్ కు, రైతులకు మంచి పేరు వచ్చేలాగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి రైతులకు సేవ చేసే అవకాశం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిందని, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతగా పనిచేసి రైతులకు సేవ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, రైతాంగానికి చేయాల్సిన అన్ని పనులను తమ ప్రభుత్వం అందజేస్తుందని, రైతుల రుణమాఫీలో వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జమ చేయడం జరిగిందని , ఇంకా రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అదే విధంగా 2 లక్షలు కన్నా పైన రుణాలు తీసుకున్న వారికి కూడా ప్రణాళిక ప్రకారం ఎవరెవరికి ఎప్పుడు రుణమాఫీ నిధులు జమ చేయాలో ముందే తెలియజేస్తామని మంత్రి తెలిపారు .పంటల భీమా, రైతు భరోసా సైతం తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, ఇందిరమ్మ ఆరు గ్యారెంటీ లతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ తోటలకు మంచి డిమాండ్ ఉందని, జిల్లాలో ఈ సంవత్సరం ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలనీ , అయిల్ పాం పంట వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, అంతర పంటలు సాగు చేసుకుని లాభం పొందవచ్చు అని, ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం ఇస్తుందని మంత్రి తెలిపారు. బ్యాంకు తప్పులను సరిచేసి 4 లక్షల మందికి ఈ నెలాకరు వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. రైతుల ను అభివ్రుది లోకి తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు .కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల, తాండూరు, పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, టి.రాంమోహన్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు. మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వై. మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జి మల్లేశ్ యాదవ్, మరియు పాలకవర్గ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తుంటే

# అడ్డుకోవడం మానుకోండి

- బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు మానుకోండి అభివృద్ధికి సహకరించండి
- మండల కాంగ్రెస్ పార్టీ పులి గారి బాబు



**వికారాబాద్ాఅక్టోబర్ 18 నవభూమి జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పరుస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని బి ఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకోవడం మానుకొని ప్రభుత్వానికి జిల్లా అభివృద్ధికై సహకరించాలని మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు హితవు పలికారు వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి ప్రభుత్వ వీప్ జిల్లా వాసు లే అయినందున జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పట్టాలని ఉద్దేశంతో పూడూర్ మండలంలో రాడార్ కేంద్రాన్ని శంకుస్థాపన చేశారని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తారని ఆయన అన్నారు రాడార్ కేంద్రం ఒకటే కాకుండా జిల్లాకు అనేక పరిశ్రమలు రానున్నాయని వికారాబాద్ జిల్లా మహర్దశ మరణం ఉందని ఆయన తెలిపారు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు ఆయన తెలిపారు జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా మనసు మార్చుకొని జిల్లా అభివృద్ధికై ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు

# డిపిఎల్ - 9 విజేతలకు బహుమతుల అందజేత







**కాటారం,అక్టోబర్ 18 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియర్ లీగ్ తొమ్మిదవ సీజన్ ఫైనల్ మ్యాచ్లో ప్రథమ బహుమతి మహి 333,ద్వితీయ బహుమతి సాన్వి జట్లకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీను బాబు ల ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి వెంకట్ రెడ్డి,ముఖ్య నాయకులు శుక్రవారం రోజున బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపిఎల్ - 9 నిర్వహించిన నిర్వాహకులకు, ధన్వాడ యూత్ కాంగ్రెస్ నాయకులకు,సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు.అలాగే విజయం సాధించిన జట్ల కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఓటమి చెందిన జట్లు దిగులు చెందకుండా ఓటమే గెలుపుకు తొలిమెట్టు లా భావించి ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,నాయకులు,కార్య కర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ సభ్యత్వ కార్యక్రమం

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి నీటిపారుదల శాఖ సర్కిల్లో టీఎన్జీవోస్ (తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నాడు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అలీ , కార్యదర్శి రవి నేతృత్వం నిర్వహించారు.ఈ సందర్భంలో, జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ అలీ మాట్లాడుతూ, "సంఘం బలోపేతానికి ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం అవ్వాలి" అని సూచించారు. టీఎన్జీవోస్ సభ్యత్వం ఉద్యోగుల హక్కుల రక్షణకు, అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు.కార్యదర్శి రవి మాట్లాడుతూ, టీఎన్జీవోస్ సభ్యత్వం ద్వారా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సమష్టి కృషి అవసరమని తెలిపారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ సభ్యత్వం పొందడం ద్వారా ఉద్యోగులకు అండగా నిలవడం, వారి వాదనలు ప్రభుత్వం ముందు ఉంచడంలో సులభతరం అవుతుందని జిల్లా అధ్యక్షులు వివరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి ట్రెజరర్ శ్రీనివాస్, ప్రమోద్, వెంకటేశం పట్టణ అధ్యక్షులు శివరాజ్, కార్యదర్శి యాదవ్ రెడ్డి, నాగేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన

## కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు



**కల్వకుర్తి,అక్టోబర్ 18,నవభూమిన్యూస్ కల్వకుర్తి (ప్రతినిధి):**-కల్వకుర్తి పట్టణంలో పరిణయం మినీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డిని కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు శాలువాతో సత్కరించడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సుమలత లకు పెళ్లిరోజు సందర్భంగా శాలువాతో సత్కరించిన టిఆర్ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆయనకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ,మచ్చలేని నాయకుడు గోలి శ్రీనివాసరెడ్డి ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపి ఆదుకున్న ఆపద్బాంధవుడు అని తెలియజేశారు.ఇలాంటి మంచి మనసున్న నాయకులు ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూన స్కైలాబ్,మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య,మాజిఎంపిటిసి సంతోష మల్లేష్, మిల్క్ సెంటర్ అధ్యక్షుడు శ్రీశైలం,గోకమల్ల రాజు,లింగమయ్య అలియాస్ చంటి,కిషోర్, విజయ్,శ్రీశైలం,మల్లేష్,చంద్రయ్య,రాజు, ముత్యాల నరేష్,రమేష్,విష్ణు, తిరుపతి,నరేష్, అభిమానులు,శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా గందె సురేష్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందె సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ నేపథ్యంలో షాద్ నగర్ నుండి పలువురు జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ సరాపు రమేష్ కుమార్, అగీరు రవికుమార్ గుప్త, గందె సురేష్, రిటైర్డ్ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్, తదితరులు నామినేషన్ వేశారు. వీరందరు షాద్ నగర్ ప్రాంతానికి చెందినవారు. అయితే ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గం తదితర పెద్దలు కొంతమంది నామినేషన్లను స్వచ్ఛందంగా ఉపసంహరించుకునేలా చేశారు. ఎన్నికను ఏకగ్రీవం చేసి గందె సురేష్ ను అధ్యక్షుడిగా ప్రకటించారు. గతంలో షాద్ నగర్ వాసవి క్లబ్ చార్టర్ ప్రసిడెంట్, ప్రస్తుతం ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శిగా గందె సురేష్ కొనసాగుతున్నారు. తాజాగా అధ్యక్షుడిగా ఎన్నిక కాబడ్డారు.

# మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**షాద్ నగర్ మున్సిపాలిటీ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. శుక్రవారం కార్యాలయ ప్రాంగణంలో కంటి పరీక్షలతో పాటు, క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కే నరేందర్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆరోగ్యపరంగా బాగుండాలని ఉద్దేశంతో చైర్మన్ నరేందర్ ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తాం

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీను




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** భవన నిర్మాణ కార్మికులు అడ్డాల దగ్గర ఎదుర్కొంటున్న సమస్యల పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాల నిర్వహించి కార్మికులను ఆదుకుంటామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం శ్రీను అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ అడ్డా దగ్గర మౌలిక వసతులు మంచినీళ్లు మరియు టాయిలెట్స్ లేక గంటల తరబడి నిల్చుని పని కోసం ఎదురుచూసే కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన చెందారు అడ్డాల దగ్గర ఐదు రూపాయలకు భోజనం వసతి కల్పించి భవన నిర్మాణ కార్మికులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు గడ్డం జంగయ్య సిపిఐ ఫరూక్ నగర్ మండల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చొప్పదండి, అక్టోబర్ 18( నవభూమి):** రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో రుక్మాపూర్ సైనిక స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఐదు పతకాలు సాధించారు. హైదరాబాదులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-19 రెజ్లింగ్ పోటీలో విజయ్ కుమార్, సిద్ధార్థ లు రజత పతకం కైవసం చేసుకున్నారు. నరసింహ, రాజరతన్, దినేష్ లు కాంస్యపతకాలు గెలుచుకున్నారు.కాగా త్వరలో జరగనున్న రాష్ట్ర సైక్లింగ్ పోటీలకు సైనిక్ విద్యార్థులు హెూమరాజ్, మంజిత్ ఎంపికయ్యారు. విజేతలందరిని డైరెక్టర్ కేసి రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి, ఫిజికల్ డైరెక్టర్ ఇనాక్, రెజ్లింగ్ కోచ్ వంశీకృష్ణ అభినందించారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల పట్టణంలో బి ఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో 11వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి తమ్ముడు శేఖర్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. చిన్నారి పాపని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

